# తెదేపా నుంచి బంగి బహిష్కరణ

- **ప్రాణహాని ఉందంటూ బాబుపై అనంతయ్య ఫిర్యాదు**

కర్నూలు, న్యూస్‌టుడే: విచిత్ర వేషాలతో ఆందోళనలు చేస్తున్న కర్నూలు మాజీ మేయర్ బంగి అనంతయ్యను తెదేపా బహిష్కరించింది. రాజ్యసభ సీటు ఆశించిన ఆయన ఈ నెల 4న పార్టీ అధినేత చంద్రబాబును కలిసి తన మనసులోని మాట చెప్పారు. తెదేపా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగానూ వ్యవహరిస్తున్న బంగి చాన్నాళ్లుగా రాజ్యసభ సీటుపై ఆశలు పెంచుకున్నారు. చంద్రబాబును కలిసిన ఐదు రోజుల అనంతరం తనకు ప్రాణహాని ఉందంటూ కర్నూలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చంద్రబాబుతో పాటు పార్టీ నేతలు కె.ఇ.కృష్ణమూర్తి, కె.ఇ.ప్రభాకర్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీమంత్రి బి.వి.మోహన్‌రెడ్డి తదితరులపై ఫిర్యాదు చేశారు.

